రాగం : హిందోళం
తాళం :

రచన : అన్నమయ్య
సంగీతం :
గానం :

# 169. కొండలలో నెలకొన్న

ప॥ కొండలలో నెలకొన్న కోనేటి రాయడువాడు

కొండలంత వరములు గుప్పెడు వాడు

కొండలలో నెలకొన్న కోనేటి రాయడువాడు

కొండలంత వరములు గుప్పెడు వాడు

కొండలలో నెలకొన్న కోనేటి రాయడువాడు...

చ॥1 కుమ్మర దాసుడైన కురువరతి నంబి

ఇమ్మన్న వరములెల్ల నిచ్చినవాడు

కుమ్మర దాసుడైన కురువరతి నంబి

ఇమ్మన్న వరములెల్ల నిచ్చినవాడు

దొమ్ములు సేసినయట్టి తొండమాన్ చక్కురవర్తి

రమ్మన్న చోటికి వచ్చి నమ్మినవాడు

దొమ్ములు సేసినయట్టి తొండమాన్ చక్కురవర్తి

రమ్మన్న చోటికి వచ్చి నమ్మినవాడు

కొండలలో నెలకొన్న కోనేటి రాయడువాడు

కొండలంత వరములు గుప్పెడు వాడు

కొండలలో నెలకొన్న కోనేటి రాయడువాడు

చ॥2 అచ్చపు వేడుకతోడ అనంతాళువారికి

ముచ్చిలి వెట్టికి మన్ను మోచినవాడు

అచ్చపు వేడుకతోడ అనంతాళువారికి

ముచ్చిలి వెట్టికి మన్ను మోచినవాడు

మచ్చిక దొలక తిరుమలనంబి తోడుత

ఇచ్చనిచ్చ మాటలాడి నచ్చినవాడు

మచ్చిక దొలక తిరుమలనంబి తోడుత

ఇచ్చనిచ్చ మాటలాడి నచ్చినవాడు

కొండలలో నెలకొన్న కోనేటి రాయడువాడు

కొండలంత వరములు గుప్పెడు వాడు

కొండలలో నెలకొన్న కోనేటి రాయడువాడు ...ఆ...

చ॥3 కంచిలోన నుండ తిరుకచ్చినంబి మీద

కరుణించి తన యెడకు రప్పించినవాడు

కంచిలోన నుండ తిరుకచ్చినంబి మీద

కరుణించి తన యెడకు రప్పించినవాడు

యెంచ నెక్కుడైన వేంకటేశుడు మనలకు

మంచివాడై కరుణ పాలించినవాడు

యెంచ నెక్కుడైన వేంకటేశుడు మనలకు

మంచివాడై కరుణ పాలించినవాడు

కొండలలో నెలకొన్న కోనేటి రాయడువాడు

కొండలంత వరములు గుప్పెడు వాడు

కొండలలో నెలకొన్న కోనేటి రాయడువాడు ...ఆ...